చిలుకూరు ఆలయ ప్రధానార్చకుడిపై దాడి

- రంగరాజన్ ఇంటికొచ్చిన రామరాజ్యం సభ్యులు
- తమతో కలిసి పని చేయాలని డిమాండ్, వాగ్వాదం
- ఆలస్యంగా వెలుగులోకి విషయం, నిందితుడి రిమాండ్

మొయినాబాద్, ఫిబ్రవరి 9: రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్‌పై దాడి జరిగింది. శుక్రవారం జరిగిన ఘటన ఆలస్యంగా ఆదివారం వెలుగులోకి వచ్చింది. రంగరాజన్ తండ్రి, ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ సౌందరరాజన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని మొయినాబాద్ పోలీసులు తెలిపారు. సీఐ పవన్‌కుమార్ కథనం ప్రకారం శుక్రవారం రంగరాజన్ ఇంటికి కొందరు వ్యక్తులు వచ్చారు. రామరాజ్య స్థాపన కోసం తమతో కలిసి పని చేయాలని, సైన్యాన్ని తయారు చేయాలని కోరారు. ఉగాది వరకు సమయం ఇస్తున్నామని, సహకరించకుంటే నిన్ను ఎవరూ కాపాడలేరని హెచ్చరించారు. రంగరాజన్ అంగీకరించకపోవడంతో వాగ్వాదం జరిగింది. దీంతో నిందితులు రంగరాజన్‌పై దాడికి పాల్పడ్డారు. సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా కేసు దర్యాప్తు జరిపామని, ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డిని ఆదివారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించామని సీఐ పవన్‌కుమార్ వెల్లడించారు.

నేడు కోస్గిలో రైతు నిరసన దీక్ష

- హాజరుకానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పథకాల అమలులో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలం
- దీక్షకు రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలి
- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పిలుపు



కోస్గిలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తూ కార్యకర్తలతో మాట్లాడుతున్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/కొడంగల్ : కొడంగల్ నియోజకవర్గం కోస్గి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నేడు ఉదయం 11 గంటలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతు దీక్ష చేపట్టినట్టు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కొడంగల్‌లో బీఆర్ఎస్ నాయకుడు మధుసూదన్‌రెడ్డి నివాసంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైందని, రైతు సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులు అద్భుతమైన సంక్షేమ ఫలాలు అందుకొని సంతోషంగా పంటలు పండించి తెలంగాణను అన్నపూర్ణగా మార్చినట్టు గుర్తుచేశారు. ఎన్ని విపత్తులు ఎదురైనా ప్రజలకు, రైతులకు సకాలంలో సంక్షేమ పథకాలు అమలుచేసినట్టు తెలిపారు. కానీ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు పూర్తయినా ఏ ఒక్క హామీ అమలుచేయకపోవడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు పేర్కొన్నారు. జనవరి 26న రిపబ్లిక్ దినోత్సవం సాక్షిగా 4 పథకాలను ప్రారంభించిన రేవంత్ సర్కారు.. ఏ ఒక్క పథకాన్ని పూర్తిగా అమలుచేయడం లేదని ఆరోపించారు. సకాలంలో పెట్టుబడి సాయం అందక రైతులు నానా ఇబ్బందులకు గురవుతున్నట్టు చెప్పారు. అబద్ధపు, మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్వస్తి పలుకుదామని పిలుపునిచ్చారు. కేటీఆర్ రైతుదీక్షకు రైతులతోపాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దయాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌రావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమేశ్‌బాబు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

లగచర్ల, రోటిబండతండాలకు కేటీఆర్..

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన లగచర్ల గిరిజన రైతుల పోరాటానికి ప్రత్యక్షంగా మద్దతు తెలిపేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో పర్యటించనున్నారు. మార్గమధ్యంలో లగచర్ల, రోటిబండతండా రైతులకు సంఘీభావం ప్రకటించనున్నారు. వారికి భరోసా ఇవ్వనున్నారు. కేటీఆర్ వస్తుండడంతో గిరిజనుల్లో ఆనందోత్సవాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని రోజులుగా ఇక్కడ పోలీస్ పహారాలో ప్రభుత్వం భూములను సర్వే చేయిస్తుండడంతో కేటీఆర్ పర్యటన రాజకీయ ప్రాధాన్యం సంతరించుకున్నది. కేటీఆర్ వెంట మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వెళ్లనున్నారు.

బీసీ జనాభా తగ్గలే.. మీరే పేర్లు ఎక్కించుకోలే!

మొదటిపేజీ తరువాయి...

వేసేందుకూ సర్కారు పెద్దలు వెనుకాడటం లేదు. బీసీ సంఘాలు, మేధావులు, సామాజిక వేత్తలు, ఇతర తెలంగాణ సమాజం లేవనెత్తుతున్న ఏ ప్రశ్నకూ సూటిగా బదులివ్వకపోగా, తిరిగి ప్రశ్నించడం, లేదంటే గతంలో నివేదికలు బయట పెట్టలేదని ఎదురుదాడికి దిగే విధానాలనే ప్రభుత్వ పెద్దలు అనుసరిస్తున్నారు. సర్వే నిర్వహణలో లోపాలు దొర్లాయని ఒకవైపు సొంత పార్టీ నేతలు, బీసీ కమిషన్ చెప్తున్నా, ప్రభుత్వ పెద్దలు మాత్రం అందుకు విరుద్ధంగా మాట్లాడుతుండటం గమనార్హం. సర్వేను సమర్థించుకోవడానికి ప్రయత్నిస్తూ ఇలా ఎదురుదాడికి దిగుతున్నారు. తాజాగా నిర్వహించిన సమావేశంలోనూ ప్రభుత్వం ఇదే రీతిన వ్యవహరించిందని అక్కడ పాల్గొన్న బీసీ ప్రతినిధులే వాపోతున్నారు.

వెల్లువెత్తుతున్న రీ సర్వే డిమాండ్

సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడకగా కొనసాగిందని, గణాంకాలన్నీ అసంబద్ధంగా ఉన్నాయని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సర్వేలో దొర్లిన పొరపాట్లను, గణాంకాల్లోని తేడాలను సహేతుకమైన ఆధారాలతో బీసీ సంఘాల నేతలు, మేధావులు, సామాజిక వేత్తలు వివరిస్తున్నారు. జాతీయ సర్వే నివేదికలు, డాటాలను ఉదహరిస్తూ రీ సర్వే చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. సర్కారు మాత్రం అదేమీ లేదంటూ, పూర్తిగా శాస్త్రీయంగా సర్వే నిర్వహించామంటూ పదేపదే సమర్థించుకుంటూ వస్తున్నది.

ఈ గణాంకాలే అసమగ్రం అంటున్న బీసీలు

తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే ఇంటింటి సర్వే గణాంకాలను వెల్లడించింది. రాష్ట్ర జనాభా మొత్తంగా 3.70 కోట్ల మంది కాగా, వారిలో 16 లక్షల మంది (3.1శాతం) సర్వేలో పాల్గొనలేదని, మిగతా 3.54 కోట్ల మంది వివరాలను సేకరించినట్టు ప్రభుత్వం వెల్లడించింది. ప్రభుత్వం సైతం 1.03 లక్షల ఇండ్లు తలుపులు వేసి ఉండటం, 1.68 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొనడానికి సంకోచించడం, 84,137 ఇండ్లు నివాసేతరంగా ఉండటం వంటి సమస్యలతో 3.1 లక్షల కుటుంబాల వివరాలను, మొత్తంగా 16 లక్షల జనాభా వివరాలను సేకరించలేదని ప్రభుత్వమే ప్రకటించింది. బీసీల జనాభా 46.25%, ముస్లిం బీసీలు 10.08% కలుపుకుంటే మొత్తంగా 56.33 శాతమని, ఎస్సీలు 17.43%, ఎస్టీలు 10.45%, ఓసీలు 15.79%గా నిర్ధారించింది. ఈ గణాంకాలపై సర్వత్రా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. పూర్తి అసంబద్ధమని బీసీ సంఘాలు తేల్చిపారేస్తున్నారు. ప్రభుత్వ పెద్దలు మాత్రం పూర్తి శాస్త్రీయంగా తేల్చామని సమర్థించుకుంటున్నారు.

మా మాటలు విన్నారా? పట్టించుకున్నారా?

సర్వే లోపాలను సరిదిద్దే అంశంపై సూటిగా జవాబివ్వకుండా ప్రభుత్వ పెద్దలు ఎదురుదాడికి దిగుతుండటంపై బీసీ సంఘాలు, మేధావులు నిప్పులు చెరుగుతున్నారు. కులగణనకు అనుసరించాల్సిన పద్ధతులు, నిబంధనలపై ప్రభుత్వానికి ఆది నుంచీ అనేక సలహాలు, సూచనలు ఇచ్చామని పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్, ఇతర కుల సంఘాలు చెప్తున్నాయి. ఇదే విషయమై సమగ్రమైన నివేదికను సీఎం రేవంత్‌రెడ్డికి అందజేశామని ఆ సంఘం నేతలు చెప్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహులగాంధీ నిర్వహించిన సమావేశంలోనూ పాల్గొని అనేక విలువైన సూచనలు చెప్పామని, జరుగుతున్న లోపాలను ఎత్తిచూపామని చెప్తున్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం వాటిని పరిగణనలోకి తీసుకోలేదని వారితోపాటు ఇతర కులసంఘాల నేతలు, మేధావులు దుయ్యబడుతున్నారు. నిపుణుల కమిటీని కూడా వేయలేదంటే సర్కారు ఉదాసీనతకు అద్దంపడుతుందని తెలుపుతున్నారు. ఇంటింటి సర్వే కోసం రూపొందించిన ప్రశ్నావళితో ప్రజల్లో భయాందోళనలు నెలకొంటాయని, దానిని సరళీకృతం చేయాలని సూచించినా పెడచెవిన పెట్టారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. సర్వే ప్రాధాన్యంపై ప్రభుత్వం సరైన ప్రచారం కూడా చేయలేదని, ప్రజలను సంసిద్ధులను చేయలేదని, దీంతో ఎవరూ వివరాలను నమోదు చేయించుకోలేదని, ఈ విషయాలను సర్కారుకు గుర్తు చేసినా నిర్లక్ష్యం చేసిందని గుర్తు చేస్తున్నారు. యాప్‌ను కూడా రూపొందించలేదని వివరిస్తున్నారు.

అన్నిదశల్లో సర్కారు ఏకపక్షం

కులగణన విషయంలో అన్ని దశల్లోనూ ప్రభుత్వం ఏకపక్షంగా ముందుకు సాగిందని బీసీ సంఘాలు, మేధావులు ధ్వజమెత్తుతున్నారు. ఫలితంగానే సర్వేలో జనాభా లెక్కలు తగ్గాయని వివరిస్తున్నారు. ఇప్పటికీ ఆ తప్పులను సవరించే ప్రయత్నం చేయకుండా తమపైనే ఎదురుదాడికి దిగడమేమిటని నిప్పులు ప్రశ్నిస్తున్నారు. ఎంతసేపై సమర్థించుకోవడం సరికాదని, తమ సూచనలను పట్టించుకోవాలని హితవు పలుకుతున్నారు. ఎట్టి పరిస్థితులలోనైనా ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్టు ప్రభుత్వ కదలికలను గమనిస్తే తెలుస్తుందని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోగా స్థానిక ఎన్నికల నిర్వహణనే పరమావధిగా ప్రభుత్వం చర్యలకు సిద్ధపడడం ఏమిటని నిలదీస్తున్నారు. ఇప్పటికైనా బీసీ సమాజం నుంచి ఎదురవుతున్న వ్యతిరేకతను గమనించి, కుల సర్వేను తిరిగి నిర్వహించాలని, డెడికేటెడ్ కమిషన్ నివేదిక సమర్పణకు తగినంత సమయం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ప్రజల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని కులసంఘాల నేతలు, మేధావులు హెచ్చరిస్తున్నారు.

త్వరలో 'మున్నూరు' కదనభేరి

- తక్కువ చేస్తే ఇరువాలు దున్నేస్తాం
- అణచివేయాలని చూస్తే అగ్గి పుట్టిస్తాం
- సీఎం రేవంత్‌రెడ్డి కుట్రలను ఛేదిస్తాం
- కాంగ్రెస్ సర్కారుకు బీటుగా జవాబిస్తాం
- బోగస్ సర్వేను నిరసిస్తూ ఆందోళనలు
- మున్నూరుకాపు అపెక్స్ కౌన్సిల్ సభలో సర్కారు తీరుపై నిప్పులు చెరిగిన నేతలు

మున్నూరుకాపు అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, చిత్రంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, మాజీమంత్రి గంగుల కమలాకర్, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కే లక్ష్మణ్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా చేసిన కులగణన సర్వేకు వ్యతిరేకంగా త్వరలో 10 లక్షల మందితో హైదరాబాద్‌లో 'మున్నూరుకాపు కదనభేరి'ని నిర్వహిస్తామని అపెక్స్‌కౌన్సిల్ ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూకాపులను ఉద్దేశపూర్వకంగా తక్కువ చేసి చూపిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. నాగలి దున్ని పంట పండించడమే కాదు, తమను అణచివేస్తే 'ఇరువాలు.. మూడు సాళ్లు' దున్నేస్తామని హెచ్చరించింది. కాంగ్రెస్ సర్కార్ చేసిన కులగణన సర్వేలో తమ సంఖ్యను తక్కువ చేసి చూపడాన్ని మున్నూరుకాపులు తీవ్రంగా ఖండించారు. జనాభాలో అత్యధికులుగా ఉన్న తమను తక్కువగా చూపి ప్రభుత్వం అవమానించిందని, మున్నూరుకాపుల ఆత్మగౌరవాన్ని అగౌరవపరచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాలను వెల్లడించారు. కులగణన బోగస్ సర్వేను నిరసిస్తూ జిల్లా, మండల కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టి కలెక్టర్లు, తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు. అలాగే, ప్రభుత్వ దిష్టిబొమ్మలను తగులబెడతామని, ఎమ్మెల్యేలను కలిసి కులగణన రీసర్వే చేయాలని డిమాండ్ చేస్తామని తెలిపారు. మున్నూరుకాపు అపెక్స్ కౌన్సిల్ పిలుపు మేరకు 'కులగణన ఫలితాలు– జరిగిన తప్పిదాలు' అనే అంశంపై ఆదివారం సికింద్రాబాద్ సిక్ విలేజ్ వీహెచ్ ఆర్ హాల్‌లో అత్యవసర సమావేశం జరిగింది. అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమరావు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, డాక్టర్ కే లక్ష్మణ్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తదితరులు రాష్ట్ర ప్రభుత్వం తప్పులతడకగా చేసిన కులగణన సర్వేను వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. తక్షణమే రీసర్వే చేసి, సీఎం రేవంత్‌రెడ్డి తన తప్పును సవరించుకోవాలని సూచించారు. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సంజయ్ మాట్లాడుతూ.. మున్నూరుకాపు సామాజికవర్గం అధిక సంఖ్యలో ఉన్నందునే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రాష్ట్ర అధ్యక్షులుగా పలుమార్లు వారినే నియమించిన విషయాన్ని గుర్తుచేశారు. అపెక్స్ కౌన్సిల్ నిర్ణయించిన మేరకు భారీ బహిరంగ సభకు మున్నూరుకాపులను కార్యోన్ముఖులను చేయాలని సూచించారు. ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ.. మున్నూరుకాపులు ఐకమత్యంతో ఉండాలని, మన జనాభా తక్కువచేసి చూపిన కులగనను అంగీకరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా కులం బలం సంఘటితమై శక్తిని నిరూపించే సమయం వచ్చిందని తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ విఠల్ మాట్లాడుతూ.. తమ జనాభాను తక్కువ చేసి చూపడం సహించలేని తప్పిదమని పేర్కొన్నారు. ఇందుకు నిరసనగా ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేందుకు ప్రత్యక్ష కార్యాచరణకు దిగాల్సిన అవసరం ఉందని తెలిపారు. మున్నూరుకాపు సంఘం యువత అధ్యక్షుడు బండి సంజీవ్ మాట్లాడుతూ.. సర్వే నివేదిక చిత్తు కాగితంతో సమానమని పేర్కొన్నారు. మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మక్క కులగణన నివేదికను వ్యతిరేకిస్తూ జిల్లా, మండల కేంద్రాల్లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను తగులబెట్టి సంఘటిత శక్తిని నిరూపిద్దామని చెప్పారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. న్యాయమైన వాటా సాధనకు మహోద్యమాన్ని నిర్మిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, నన్నపనేని నరేందర్, సోమారపు సత్యనారాయణ, జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వీ ప్రకాశ్, రౌతు కనకయ్య, సుంకర బాలకిషన్, కొత్త లక్ష్మణ్, తెలంగాణ విఠల్, ఎడ్ల రవి, ఉగ్గే శ్రీనివాస్, పిడికిలి రాజు, దుర్గం రవీందర్, మరికల్ పోత సుధీర్‌కుమార్, ఆకుల రజిత్, ఊసా రఘు, లవంగాల అనిల్, జైపాల్‌రెడ్డి, పర్వతం సతీశ్, పర్వతం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కుట్రలను తిప్పికొట్టాల్సిన సమయమిదే: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మున్నూరుకాపు సంఖ్యను తక్కువ చేసి చూపిందని రాజ్యసభ సభ్యులు, మున్నూరుకాపు సంఘం గౌరవాధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర ధ్వజమెత్తారు. రాజకీయాలకు అతీతంగా ఒకే వేదికపై వచ్చి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి లేదా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కుట్రలు చేస్తే ఐక్యతతో పోరాటం చేద్దామని పేర్కొన్నారు. మూన్నూరుకాపుల చైతన్యాన్ని ప్రదర్శించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. కుల ప్రయోజనాల కోసం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఐక్యత, చైతన్యం, క్రమశిక్షణ, పట్టుదల, కార్యదీక్షాదక్షతతో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.

తెరచాటు కుట్రలకు తగిన గుణపాఠం చెప్తాం: మాజీ మంత్రి గంగుల కమలాకర్

రాష్ట్రంలో కులగణన పేరుతో జరిపిన సర్వేలో తాము తప్ప ఇతరులు ప్రభావశీలురుగా ఉండకూడదని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్దేశపూర్వకంగా కుట్రలు చేశారనే అనుమానాలు కలుగుతున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. చాటుమాటుగా కుట్రలు చేస్తే తాము సహించేదిలేదని హెచ్చరించారు. అపెక్స్ కౌన్సిల్ నిర్ణయించిన మేరకు 10 లక్షల మందితో మున్నూరుకాపుల కదనభేరిని మోగిద్దామని పిలుపునిచ్చారు. రాజకీయాలకు, పార్టీలకతీతంగా కులాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 'ఖబర్దార్.. రేవంత్‌రెడ్డీ! మున్నూరుకాపులను తక్కువ చేసి చూపెట్టారు. ఇంతకు ఇంత అనుభవిస్తారు. ప్రజాక్షేత్రంలో దీనికి ప్రతిఫలం అనుభవిస్తారు. బలవంతుడిని బలహీనపర్చే, రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవడంలో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు. పాలకుల కుట్రలు, కుయుక్తులను ఛేదించుకుంటూ రాజ్యాధికారం సాధించుకునే దిశగా ఆత్మస్థైర్యంతో ముందుకుసాగుదాం' అని పిలుపునిచ్చారు.

CSIR-CENTRAL FOOD TECHNOLOGICAL RESEARCH INSTITUTE
RESOURCE CENTRE, HYDERABAD-500 007

announces

Hands on Training Programme
on
VALUE ADDED PRODUCTS FROM MINOR MILLETS

(Under the sponsorship of Khadi and Village Industries Commission (KVIC), Mumbai)

Applications are invited from interested candidates for Hands on Training Programme on Value added products from minor millets to enhance the entrepreneur's skills in processing minor millets. Degree/Diploma holders are eligible to apply. There is no course fee. The training programme will be held at CSIR-CFTRI Resource Centre, Habshiguda, (Opp to Metro pillar C-968) Hyderabad during 10-13 March, 2025. Number of participants is limited to 15 only. Selected candidates have to make their own arrangements for travel & accommodation during the programme.

Applications with details of qualifications, age, experience (if any) and contact details, along with entrepreneurship details (if any) may be mailed to sathiyamala@cftri.res.in or rchyderabad@cftri.res.in on or before 22.02.2025. Shortlisting of candidates will be carried out by a screening committee. The decision of the screening committee is final and binding. Interested Candidates may contact Mrs. K. Sathiya Mala: 9246356615; Mr. A. Nagender: 9440544676

సమావేశంలో అభివాదం చేస్తున్న బీసీ సంఘాల నేతలు ఆర్ కృష్ణయ్య, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, చిరంజీవులు

రిజర్వేషన్లు పెంచాకే ఎన్నికలు జరపాలి

- రిజర్వేషన్లపై చట్టబద్ధత కల్పించాలి
- లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం తప్పదు
- బీసీ సంఘాల నేతలు ఆర్ కృష్ణయ్య, శ్రీనివాస్‌గౌడ్

రవీంద్రభారతి, ఫిబ్రవరి9: బీసీ రిజర్వేషన్లను పెంచాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 42% పెంచితేనే పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీలుగా బీసీలకు అవకాశం దక్కుతుందని తెలిపారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. హైదరాబాద్ లక్డీకాపూల్‌లో ఆదివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ మేధావుల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సుప్రీంకోర్టు సిఫారసు మేరకు డెడికేటెడ్ కమిషన్ రిపోర్టుతో సహా అసెంబ్లీలో చట్టం చేస్తే రాబోయే కాలంలో ప్రభుత్వానికి ఏ విధమైన న్యాయపరమైన ఇబ్బందులు ఉండవని తేల్చిచెప్పారు. దేశంలో జరిగే జనగణనలో బీసీ కులగణన చేర్చాలని, బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తూనే రాజకీయ అధికారమే లక్ష్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కాపుడకోవడానికే బీసీ రిజర్వేషన్ల సంఖ్యను ప్రభుత్వం తగ్గించిందని ధ్వజమెత్తారు. 10 శాతం కంటే తక్కువగా ఉన్న ఓసీలను 15.79 శాతంగా ఎలా చూపారని ప్రశ్నించారు. బీసీల సంఖ్యను తక్కువగా చూపించి వారి రాజకీయ రిజర్వేషన్లను దెబ్బదీసేందుకు ప్రభుత్వం కుట్రపన్నుతుందని విమర్శించారు. తక్షణమే పూర్తి పారదర్శకతతో నిజమైన గణాంకాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు, ఎంబీసీ మాజీ చైర్మన్ తాండూరు శ్రీనివాస్, బీసీ నేత సంగెం సూర్యారావు, గుజ్జ సత్యం, నీల వెంకటేశ్, అంజి, వేముల రామకృష్ణ తదితరులు హాజరయ్యారు.

ప్రైవేటు బస్సులో 25 లక్షలు చోరీ

నల్లగొండ జిల్లా గోపలాయపల్లిలో ఘటన

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9 : ట్రావెల్ బస్సు లో రూ.25 లక్షలు ఉన్న బ్యాగు చోరీకి గురైంది. ఓ ప్రయాణికుడు బస్సు దిగి టిఫిన్ చేసి వచ్చేలోగా నగదు ఉన్న బ్యాగును గుర్తుతెలియని వ్యక్తి చోరీ చేసిన ఘటన నల్లగొండ జిల్లాలో చోటుచేసుకున్నది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్లకు చెందిన వ్యాపారి వెంకటేశ్ రూ. 25 లక్షల నగదు తీసుకొని చెన్నై నుంచి హైదరాబాద్‌కు వెళ్లడానికి ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సును ఎక్కాడు. నార్కట్‌పల్లి మండలం గోపలాయపల్లి శివారులోని పూజిత హోటల్ వద్దకు రాగానే వెంకటేశ్ తనతో తీసుకువచ్చిన నగదు ఉన్న బ్యాగును అక్కడే పెట్టి బస్సు దిగి టిఫిన్ చేయడం కోసం వెళ్లాడు. తిరిగి వచ్చేలోగా నగదు ఉన్న బ్యాగు కనిపించలేదు. వెంటనే బాధితుడు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలికి సీఐ నాగరాజు, ఎస్సై క్రాంతికుమార్ సందర్శించి సీసీ కెమెరాలను పరిశీలించారు. బస్సు నుంచి నగదు ఉన్న బ్యాగును గుర్తుతెలియని ఓ వ్యక్తి చోరీ చేసినట్టు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

బాధితుడిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న పోలీసులు

భారత ప్రభుత్వం
దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ,
డిపార్ట్‌మెంట్ ఆఫ్ అఫీషియల్ ల్యాంగ్వేజ్
NDCC-II బిల్డింగ్, B వింగ్, 4వ అంతస్తు, జైసింగ్ రోడ్, న్యూఢిల్లి-110001

ఉద్యోగ ప్రకటన

డిపార్ట్‌మెంట్ ఆఫ్ అఫీషియల్ ల్యాంగ్వేజ్, దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డిప్యుటేషన్ లేదా కాంట్రాక్ట్ ప్రాతిపదికన ''భారతీయ భాషా అనుభాగ్'', న్యూఢిల్లీ లో దిగువ తెలిపిన 48 ఉద్యోగాలను భర్తీ చేయుటకు అర్హత గల మరియు ఆసక్తి గల అభ్యర్థులు (కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వ/ బ్యాంకులు/ అండర్‌టేకింగ్స్/కార్పొరేషన్స్/ బోర్డులు/ స్వయంప్రతిపత్తి గల సంస్థలు/ విశ్వవిద్యాలయాలు/ గుర్తింపుపొందిన పరిశోధన లేదా విద్యా సంస్థలు మొదలైన వాటిలో సేవలను అందిస్తున్న మరియు పదవీ విరమణ పొందిన సిబ్బంది) నుండి దరఖాస్తులు కోరుతోంది.

క్ర. సం.	ఉద్యోగం పేరు	పే లెవల్ (7వ పే కమిషన్ ప్రకారం)	ఉద్యోగాల సంఖ్య
1	అండర్ సెక్రటరీ	లెవల్-11 (రూ.67,700-రూ. 2,08,700)	01
2	అసిస్టెంట్ డైరెక్టర్లు * (తెలుగు, అస్సామి, గుజరాతి, కాశ్మీరి, ఇంగ్లీష్, కన్నడ, మలయాళం, మరాఠి, ఒరియా, పంజాబి, తమిళ్, బెంగాళి, మణిపురి, మిజో మరియు కొంకణి)	లెవల్-10 (రూ.56,000-రూ. 1,77,500)	15* తెలిపిన 15 భాషలలో ప్రతీది ఒక్క